నేడు డయల్ యువర్ డీఎం

పరకాల, జూన్ 18 : పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఎం రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపా రు. పరకాల, చుట్టుపక్కల మండలాలకు చెందిన ప్రజలు మధ్యాహ్నం 3 నుంచి నాలుగు గంటల వరకు 7382926174 నంబర్‌కు ఫోన్ చేసి తమ సలహాలు, సూచనలు, ఫిర్యా దులు ఇవ్వచ్చని పేర్కొన్నారు.

బీసీ హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు, జూన్ 18 : మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హాస్టల్ సంక్షేమ అధికారి ఏ రవికుమార్ తెలిపారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం శుచి, రుచికరమైన ఆహారంతోపాటు ఉచితంగా నోట్‌బుక్స్, 4 జతల దుస్తులు, బెడ్‌షీట్స్, కార్పెట్స్, కాస్మోటిక్స్ చార్జీలు ఇస్తామన్నారు. 85 సీట్లు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీతకు సన్మానం

హసన్‌పర్తి, జూన్ 18: రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోర్డినేటర్, రాష్ట్ర గవర్నర్ అవార్డు గ్రహీత దేశిని లక్ష్మీనారాయణను హనుమకొండలోని సీఆర్‌పీఎఫ్ 54 డివిజన్ బెటాలియన్‌లో మంగళవారం కమాండెంట్ మోహన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భగా కమాండెంట్ మోహన్ మాట్లాడుతూ ప్రజాసేవతో లక్ష్మీనారాయణ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు సుమ, తులసి పాల్గొన్నారు.

దూరవిద్య డిగ్రీ ఫస్టియర్ పరీక్షల్లో ఇద్దరు డిబార్

హనుమకొండ చౌరస్తా, జూన్ 18: కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం మొదటి సంవత్సరం పరీక్షల్లో ఇద్దరిని డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జనగామలో ఒకరికి బదులు ఇంకొకరు పరీక్ష రాస్తుండగా ఇద్దరిని పట్టుకుని డిబార్ చేసినట్లు తెలిపారు.

'గుడి స్థలాన్ని కాపాడాలి'

శాయంపేట జూన్ 18: మండల కేంద్రంలోని పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడాలని ఎంపీడీవో, ఎంపీవో, అధికారులకు గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు వంగర సాంబయ్య, బాసాని వెంకన్న, బాసాని విద్యాసాగర్ మాట్లాడుతూ రెండు నెలల నుంచి గుడి స్థలాన్ని ఆక్రమించి ఇంటిని నిర్మిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాసాని రాజు, సదాశివుడు, ఆడెపు అశోక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

CHANGE OF NAME

★I, **NIMMANI SANTHOSH** (New name), H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal dist.-506002, T.S., **NIMMANI SANTOSH** (Old Name), hence forth be charged as **NIMMANI SANTHOSH** for all purpose.
NTW-00

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర || 9502879612.
KMM_11687

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

తూతూమంత్రంగా జడ్పీ సమావేశం

చివరి స్థాయీ సంఘాల మీటింగ్‌లో శాఖల వారీగా సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

జడ్పీ స్థాయీ సంఘాల సమావేశంలో పాల్గొన్న అధికారులు

హనుమకొండ, జూన్18: హనుమకొండలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో వరంగల్ అర్బన్ జిల్లా జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు తూతూమంత్రం గా సాగాయి. ప్రస్తుత పాలకవర్గ గడువు జూలై 4వ తేదీతో పూర్తి కానున్న నేపథ్యంలో మంగళవారం చివరి స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ లు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్పారు. 1, 2, 4, 7వ స్థాయీ సంఘాల సమావేశంలో డీఆర్‌డీఏ, మైనారిటీ సంక్షేమం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, విద్యుత్, నీటిపారుదల శాఖ, గనులు, బడ్జెట్ పన్నుల విధానం, జిల్లా ప్లానింగ్, గనులు, ప్రజా పంపిణీ, ఆర్థిక విషయాలపై జడ్పీ చైర్మ న్ డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్ సమీక్షించారు. జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు అధ్యక్ష తన జరిగిన 3వ స్థాయీ సంఘం సమావేశంలో వ్యవసాయం, ఉద్యాన, పట్టు పరి శ్రమ శాఖ, పశు వైద్యం, మత్స్య, మార్కెటింగ్ శాఖలపై సమీక్షించారు. ధర్మసాగర్ జడ్పీటీసీ సభ్యురాలు పిట్టల శ్రీలత అధ్యక్షతన 5వ స్థాయీ సంఘం సమావేశంలో మహిళ, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమంపై, హసన్‌పర్తి జడ్పీటీసీ సభ్యురాలు సునీత అధ్య క్షతన జరిగిన 6వ స్థాయీ సంఘం సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, వెనుక బడిన తరగతుల సంక్షేమంపై సమీక్షించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన, జరుగుతున్న, పెండింగ్‌లో ఉన్న పనులను సమావేశంలో వివరించారు. జడ్పీ సీఈవో విద్యాలత, జడ్పీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రావీణ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీజీవో నేతలు

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ నేతలు

హనుమకొండ, జూన్ 18 : హనుమకొండ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పీ ప్రావీణ్యను టీజీవో నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, అన్వర్ హుస్సేన్, డాక్టర్ మహేష్ కుమా ర్, రాజేశ్‌కుమార్ గౌడ్, ఆస్నాల శ్రీనివాస్, నాగ నారాయణ, రమేశ్ కుమార్ రెడ్డి, రఘుపతిరెడ్డి ఉన్నారు. అలాగే, టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కూడా కలెక్టర్‌ను పలువురు ఉద్యోగ సంఘాల నేతలు కలిసి శాలువా కప్పి, పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యాం సుందర్, మోయిజ్, లక్ష్మిప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సలీం, సురేశ్, రాజేశ్‌ఖన్నా, రాంప్రసాద్, రాజమణి, భగవాన్‌రెడ్డి, అనూప్, ప్రణయ్, పృథ్వీ, శ్రీనివాస్, శ్రీధర్, సుధాకర్ మిస్బా, హమీద్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ పాలక వర్గం ఆధ్వర్యంలో..

హనుమకొండ కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు పీ ప్రావీణ్యను కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపింది. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డాక్టర్ పీ విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, చెన్నమనేని జయశ్రీ, బిల్లా రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రావీణ్యకు పూలమొక్కను అందజేస్తున్న టీఎన్జీవో నేతలు

లోన్ యాప్‌తో మోసం

రూ.57,000 నష్టపోయిన యువకుడు

శాయంపేట, జూన్ 18 : ఆన్‌లైన్‌లో లోన్ యాప్‌తో యువకుడుమోసపోయిన ఘటన మండలంలోని వసంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆకునూరు కోటి మంగళ వారం ఫేస్‌బుక్‌లో ధని ఆప్‌లో లోన్ తీసుకోవడానికి కాల్ అనే ఆప్షన్ మీద క్లిక్ చేశాడు. దీంతో యాప్ వాళ్లు లోన్ ప్రాసెసింగ్ కావాలంటే ప్రాసెసింగ్ ఫీజు పేరుతో పలు మార్లు రూ. 57000 బ్యాంక్ అకౌంట్‌కు ఫోన్ పే ద్వారా చెల్లించుకున్నారు. లోన్ శాంక్షన్ చేయకుండా ఇంకా డబ్బులు అడుగుతుంటే మోసపోయానని తెలుసుకొని శాయంపేట పోలీసులను ఆశ్రయించగా, వారు సైబర్ మోసాన్ని అతనికి వివరించి 1930 కాల్ చేసి సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు.

ఐదుగురు మహిళలపై కేసు నమోదు

భీమదేవరపల్లి, జూన్ 18 : మండలంలోని ముల్కనూరులో నాటుసారా తయారు చేస్తున్న ఐదుగురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్ర మోహన్ వెల్లడించారు. గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన కొంతమంది మహిళలు ఊరు చివర నాటుసారా తయారు చేస్తుండగా పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు మంగళవారం దాడులు చేయగా నిర్వాహకులు పరారయ్యారు. అక్కడ 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 15లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాటుసారా తయారీదారులు బొమ్మిశెట్టి స్వరూప, సరోజ న, రేణుక, గొల్లెన లక్ష్మి, కొమురమ్మలుగా గుర్తించినట్లు, వీరిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు ఖలీల్, కోటి, వీరమల్లు, లాలయ్య, ఆయూబ్ పాల్గొన్నారు.

బడి బాట ర్యాలీలు

ఐనవోలు, జూన్ 18: మండల కేంద్రంలో మంగళవారం ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు బడి బాట ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని కక్కిరాలపల్లి ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం దాతలు మెట్టు తిరుపతిరెడ్డి, ఆత్మకూరు శ్రీనివాస్, శనిగరం సాంబయ్య, బొలుగొడ్డు శ్రీధర్ రూ.25 వేల విలువ చేసే నోట్‌బుక్స్, సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. హెచ్ఎం కృష్ణమూ ర్తి, జడ్పీ హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్ స్వర్ణలత పాల్గొన్నారు.

వంగపల్లి జన్మదిన వేడుకలు

హనుమకొండ, జూన్ 18: హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వంగపల్లి శ్రీనివా స్ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్‌ఖన్నా మాట్లాడుతూ ఎమ్మా ర్పీఎస్ మలిదశ ఉద్యమాన్ని ఉధ్రూతలు ఊగించి వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకపోయిన యువ నాయకుడు వంగపల్లి అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైస శోభన్, జిల్లా ఉపాధ్యక్షుడు జన్ను సంజీవ్, అనిల్ కుమార్, ప్రభాకర్, తిరుపతి, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

కాజీపేట, జూన్ 18: పట్టణంలోని 62వ డివిజన్ సోమిడిలో రేణుకా ఎల్లమ్మతల్లి బోనాలను మంగళవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్-రమాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కుల సంఘం పెద్దలు బొల్లికొండ ఉపేందర్, బస్వ యాదగిరి, వెంకటేశ్, హనుమంతు, భిక్షపతి, మహేందర్, పిల్లల కుమారస్వామి, గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్, నాగపురి లలితక్క పాల్గొన్నారు.

లింగనిర్ధారణపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ పీ ప్రావీణ్య

హనుమకొండ, జూన్ 18: లింగనిర్ధారణ పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన లింగ నిర్ధారణ నిరోధక చట్టం జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలతో పాటు పోలీసు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో గర్భిణులకు లింగ వివక్షతపై ఆశలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించడంతోపాటు వారిపై నిఘా పెట్టాలన్నారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. 1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నులి పురుగుల నివారణ మాత్రలను ఇస్తామన్నారు. జిల్లాలో మొత్తం 2,36,488 మంది పిల్లలకు ఈ మాత్రలు ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీడబ్ల్యూవో కే మధురిమ, జిల్లా కోర్టుల ముఖ్య పాలనాధికారి శోభారాణి, మారి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్ కృష్ణ మూర్తి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి యాకూబ్ పాల్గొన్నారు.

యథావిధిగా పన్నుల సేకరణ

- జూలై 1 నుంచి మీ సేవ కేంద్రాల్లో చెల్లింపులు
- గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే
- తెల్లవారుజామున హాజరు పాయింట్ల తనిఖీ

కార్మికుల హాజరు పాయింట్లను తనిఖీ చేస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూన్ 18: కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మీ సేవ కేంద్రాల్లో జూలై 1 నుంచి ఆస్తి పన్నులు చెల్లింపులు చేయవచ్చని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ విభాగం అధికారులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. అదేవిధంగా తెల్లవారు జామున 5 గంటలకు అశోకా, అమృత థియేటర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా గ్రేటర్ పరిధిలోని 12 మీ సేవ కేంద్రాలు, వార్డు కార్యాలయాల్లో పన్నుల చెల్లింపులు నిలిచిపోయాయన్నారు. వాటిని పునరుద్ధరించే ప్రక్రియ జరుగుతున్నదని, జూలై 1 నుంచి యథావిధిగా పన్నుల సేకరణ జరుగుతుందన్నారు. నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. గైర్జాజరుకు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంద స్తు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరుకాకపోతే జీతంలో కోత విధించాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులు సుదీర్ఘకాలంగా విధులకు గైర్జాజరైతే ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీలు, కుమార్‌పల్లిలో పర్యటించిన కమిషనర్ రెండు వైపులా డ్రైనేజీలు ఉండగా ఒక వైపు చెత్త తొలగించక పోవడంపై జవాన్‌ను మందలించారు. మచిలీబజార్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని అమె అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య పనితీరుపై కమిషనర్ స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఆర్‌వోలు సుదర్శన్, శ్రీనివాస్, యూసుఫా ద్దీన్, షహజాదీ బేగం, ఐటీ మేనేజర్ రమేశ్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ సూపర్‌వై జర్ భాస్కర్, ఇన్స్పెక్టర్ అనిల్, జవాన్లు పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

మేయర్ గుండు సుధారాణి

పారిశుధ్య పనుల పురోగతిపై సమీక్షిస్తున్న మేయర్, కమిషనర్

వరంగల్,జూన్ 18 : గ్రేటర్ పరిధిలోని ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరగాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను అదేశించారు. మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె పారిశుధ్య పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేస్తేనే పారిశుధ్య వ్యవస్థ ఆశాజనకంగా సాగుతుందన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఆమె అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు తమ డివిజన్ల పరిధిలో డ్రైనేజీ క్లీనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి నిషేధిత ప్లాస్టిక్‌ను అరికట్టాలన్నారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త, మురుగు నీరు నిల్వ ఉంటే జరిమానాలు విధించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ శానిటరి ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని డివిజన్లపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. కార్మికుల హాజరును సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో తీసుకోవాలని సూచించారు. డంపర్‌బిన్‌ల నుంచి కాంపాక్టర్లు చెత్తను తొలగించే క్రమంలో జియో ట్యాగ్‌తో కూడిన ఫొటోలను పంపించాలని ఆమె ఆదేశించారు. పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించకుంటే సంబంధిత సిబ్బంది, అధికారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, భాస్కర్, నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఈజీఎస్ రికార్డులను అందుబాటులో ఉంచాలి

అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు

దామెర, జూన్ 18 : గ్రామపంచాయతీల్లో ఈజీఎస్ పనుల రికార్డులను కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డీ వో మాట్లాడుతూ రికార్డుల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి ప్రత్యేక బృందాలు ఈ నెలాఖరు వరకు జిల్లాకు రానున్నాయని, క్షేత్రస్థాయిలో జరిగిన పనులపై రికార్డులను పరిశీలిస్తుందని తెలిపారు. అలాగే వర్షాకాలంలో గ్రామాల్లోని నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలను నాటేందుకు కావాల్సిన స్థలాలను గుర్తించాలని సూచించారు. జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఏవీవో నర్సింహారావు, డీటీసీ శ్రీధర్, ఎంపీడీవో కల్పన, ఏపీవో శారద పాల్గొన్నారు.

ఐనవోలులో విరిగిన విద్యుత్ స్తంభాలు

వరంగల్-ఐనవోలు రహదారిపైన విరిగి పడిన చెట్టు

గాలి వానతో విరిగిన స్తంభాలు, చెట్లు

ఐనవోలు, జూన్ 18: మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన గాలి వాన బీభత్సం సృష్టించింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. మండల కేంద్రం లోని అంగడి ఏరియాలో భారీ చెట్టు విరిగి పడడంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా వరంగల్ నుంచి ఐనవోలు వెళ్లే రహదారిలో పున్నేల్ వడ్డెరగూడెం సమీపంలో రోడ్డు పైన చెట్టు విరిగి పడింది. విషయం తెలుసుకున్న ఎస్సై అనిల్‌కుమార్ స్థానికులతో కలిసి రోడ్డు మీద పడిన చెట్టును తొలగించారు.

హనుమకొండలో కురుస్తున్న వర్షం

కేసీఆర్‌కు ప్రసాదం అందజేత

మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రసాదాన్ని అందజేస్తున్న చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూన్ 18: ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును పార్టీ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, కాశీవిశ్వనాథుడు, అయోధ్య బాలరాముడి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలను అభినందించారని, బీఆర్ఎస్‌కు బలమైన క్యాడర్ ఉన్నదని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారని వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రతినిధులను అధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలను సిద్ధం చేయాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట సూర ప్రమోద్, చిర్ర సుమన్ ఉన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

జడ్జి రమేశ్‌బాబుకు పూలమొక్కను అందజేస్తున్న ప్రావీణ్య

హనుమకొండ, జూన్ 18: హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావీణ్య మంగళవారం కోర్టు ప్రాంగణంలోని చాంబర్‌లో జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జీ రమేశ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జడ్జి శుభాకాంక్షలు తెలిపారు.

కాకతీయ వారసుడిని కలిసిన జాగృతి నేత


బస్తర్ మహారాజ్ కమల్ చంద్ర భాంజ్‌దేవ్‌తో సుశీల్‌గౌడ్

హనుమకొండ చౌరస్తా, జూన్ 18: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్‌పూర్‌లో 22వ కాకతీయ వారసుడు బస్తర్ మహారాజు కమల్ చంద్ర భాంజ్‌దేవ్‌ను భారత జాగృతి నాయకుడు మడిపెల్లి సుశీల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ ప్రసాదంలో ఆయనను కలిసి సన్మానించినట్లు తెలిపారు.

నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 18 : రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్‌ను, పాలకమండలి నియమించాలని ఆ సంఘం నాయకుడు శ్యాంసుందర్ ప్రభుత్వాన్ని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖలను త్వరలోనే కలిసి వినతి పత్రం అందిస్తామన్నారు. బార్బర్ పోస్టులను భర్తీ చేయాలని, దేవాలయాల కమిటీల్లో నాయి బ్రాహ్మణులకు ప్రాధా న్యత కల్పించాలన్నారు. త్వరలోనే హనుమకొండల